# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 79 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం ● 11, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబర్10(నమస్తే ఉదయం):** రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోస్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించ నున్నారు. ఆసియాన్-ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా



సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## ఊరూవాడా సద్దుల బతుకమ్మ

# సంబరాలు



### ట్యాంక్‌బండ్‌పై వైభవంగా బతుకమ్మ సంబరం

### పలు జిల్లాల్లో వేడుకగా సాగిన ఉత్సవాలు

**హైదరాబాద్,అక్టోబర్10(నమస్తే ఉదయం):** తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనాయి. వేలాదిమందితో బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. అలాగే ట్యాంక్ బండ్ పరిసరాలు మహిళల సందడితో కళకళ లాడింది. ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూడి సిఎం మల్లు భట్టి విక్రమార్కలు సంబురాలకు హాజరయ్యారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడారు. వేలాది మంది మహిళలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం కిక్కిరిసిపోయింది. వికారాబాద్ జిల్లా తాండూరులో మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా సాగు తున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారం భమైన ఈ సంబురాలు నేటితో ముగిసాయి. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్ని అంటాయి. ఇటు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహ పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూల వనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని మనకు పూర్వీకులు ఇచ్చిన గొప్ప ఆచారం, సంస్కృతీ





బతుకమ్మ అన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పండుగను అందించడమే మన బాధ్యత అని, చెరువులను కబ్జాలు కాకుండా కాపాడుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ రోజు చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ అంటేనే చెరువులు అని, బతుకమ్మ చెరువుల్లో నీరు తాగేదని, పొలాలకు నీరు అందించేదని ఆమె తెలిపారు. మన జీవన శైలి చెరువులపై ఆధారపడి ఉందని, హైదరాబాద్‌కు లేక్ సిటీ అని పేరు ఉండేదని, కానీ, ఈ రోజు అవి కనుమరుగు అయిపోయాయని ఆమె తెలిపారు. ఆటలు, పాటలు, బతుకమ్మకు పూజలు ఇది తరతరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.



## ముగిసిన బతుకమ్మ వేడుకలు

### ఊరూవాడ సంబరాలతో వీడ్కోలు - హైదరాబాద్ సహా పట్టణాల్లో పత్రేక ఏర్పాట్లు

**హైదరాబాద్,అక్టోబర్10(నమస్తే ఉదయం):** తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. గురువారం సద్దుల బతుకమ్మతో పండగ ముగిసింది. ఊరూవాడా తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగుతోంది. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి రమణీ యకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకున్నారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి-అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో



అమరుస్తారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించ డానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

## కెసిఆర్‌ను విమర్శించకుండా ఉండలేరా

### విమర్శలే మీ ప్రభుత్వ విధానమా

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ సబిత

**హైదరాబాద్,అక్టోబర్10(నమస్తే ఉదయం):** ఎక్కడ పడితే అక్కడ.. విద్యార్థులు, టీచర్ల ముందు కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా రెడ్డి సూటిగా ప్రశ్నించారు. గడిచిన పది నెలలలో కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్క సభలో అయినా మాట్లాడారా..? అని అడిగారు. నిన్న డీఎస్సీ నియామక పత్రాల అందజేత సందర్భంగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శించిన తీరుపై సబితా ఇంద్రారెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి మాట్లాడేటప్పుడు అది ప్రభుత్వ కార్యక్రమా లేక పార్టీ కార్యక్రమా మర్చిపోతున్నారు. మీరు ఇచ్చాం అని చెప్తున్న టీచర్ పోస్టులు కేసీఆర్ మంజూరు చేసినవి కావా..? ఉన్నత విద్యాశాఖలో 3202 పోస్టులు, యూనివర్సిటీలలో 1081 పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కావా..? అని సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. ఇంటర్, టెక్నికల్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంబంధించి 3896 కాంట్రాక్టు ఉద్యోగులను కేసీఆర్ రెగ్యులర్ చేశారు అని చెప్తే బాగుండేది. ఎన్నికల ముందు మీరు చెప్పిన 25,000 టీచర్ పోస్టులు ఎందుకు ఇవ్వలేదు అని ఆ గురువుల ముందు చెప్తే బాగుండేది. ఎన్నికలప్పుడు 6000 పాఠశాలలు మూతపడ్డాయి అని అబద్దం చెప్పిన మీరు, ఆ పాఠశాలల లిస్ట్ విడుదల చేస్తే బాగుండేది. మన ఊరు మన బడి కార్యక్రమం ఎందుకు ఆపేశారో చెప్తే బాగుండేది. 6 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్న కేసీఆర్ ప్రవేశ పెట్టిన గురుకులాలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేద్దాం అనుకుంటున్నది అని చెప్తే బాగుండేది. ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ఎందుకు ఆపేశారో చెప్తే బాగుండేది. ఎన్నికల సమయంలో చెప్పినట్టు ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్య భరోసా కార్డు ఎప్పుడు ఇస్తారో చెప్తే బాగుండేది. 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న మీరు మిగితా పాఠశాలలను గాలికి వదిలేశాము అని చెప్తే బాగుండేది అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు.



## అశ్రునయనాల మధ్య

# రతన్ టాటా అంత్యక్రియలు

### మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ

### అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి

**ముంబై,అక్టోబర్10(నమస్తే ఉదయం):** పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు. రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్ధతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్ధీవ దేహం వద్ద పార్సీ, ముస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

### తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల

## వాటా విడుదల

**ఎపికి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు**

**న్యూఢిల్లీ,అక్టోబర్10(నమస్తే ఉదయం):** కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం



ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.

## అంధకారంలో కాలనీలు..

# పట్టింపులేని అధికారులు

### చాలా ప్రాంతాల్లో చీకటిరాజ్యం..

### విద్యుత్ దీపాల సమస్యను పరిష్కరించాలి..

### మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ



**రాజేంద్రనగర్,అక్టోబర్ 10 (నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మోహన్ రెడ్డినగర్, సాయిబాబా నగర్, వడ్డెర బస్తీ (ఆదర్శనగర్), బృందావన్ కాలనీ,బాబుల్ రెడ్డినగర్ బస్తీలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.

గురువారం ఈ మేరకు రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...దసరా బతుకమ్మ పండుగ, దీపావళి పండుగ సందర్భంగా వివిధ బస్తీలలో వీధి దీపాలు లేకపోవడంతో మహిళలు,వృద్ధులు,పిల్లలు ఇబ్బందికి గురవు తున్నారన్నారు. శివరాంపల్లి హైవే రోడ్డు నుంచి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు వీధి లైట్లు లేక చీకట్లో అక్కడే ప్రైవేట్ వాహనాలు పార్కింగ్ చేయడం,కొంతమంది ఆకతాయిలతో మహిళలు ఇబ్బందికి గురవుతున్నారు.బస్తీలలోకి వెళితే ఎవరో ఒకరు వీధి దీపాల సమస్యను ప్రస్తావిస్తున్నారని,వారికి సమాధానం చెప్పలేని పరిస్థితి ఎదురవుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు.

దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని ఎస్.వెంకటేష్ కురుమ ఆరోపించారు. అధికారులకు,సిబ్బందికి ఇంటి పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ కాలనీల అభివృద్ధిపై పట్టింపు లేకుండా పోయిందని విమర్శిస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఎలక్ట్రికల్ సిబ్బందికి ఎన్నోసార్లు మొరపెట్టుకున్న స్పందించకపోవడంతో డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు వినతిపత్రం అందించామన్నారు.ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్తీక్ ముదిరాజ్,అనిల్ లింగయత్,భగవాన్ దాస్, రాయుడు,రాజ్ కుమార్,రిషి,సంతోష్,ఆనంద్, జాంగిర్ తదితరులు ఉన్నారు.





## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి

# రూ.1.01.116 లక్షల విరాళం

### అందించిన సత్యనారాయణగుప్త

**రాజేంద్రనగర్,అక్టోబర్ 10 (నమస్తే ఉదయం):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని బీఎన్ రెడ్డికి చెందిన మంచికంటి సత్యనారాయణ గుప్త అన్నారు.

గురువారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,తెలంగాణా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్మినారాయణ గుప్తా,మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ ల చేతుల మీదుగా దేవాలయం అధ్యక్షుడు అర్థం లక్షమయ్య గుప్తాకు రూ.1.01.116 విరాళం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్తా,పానగంటి శేఖర్ గుప్తా,అర్థం శ్రీనివాసులు గుప్తా,న్యాలాంటి నర్సింహా గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్త,సోమ అశోక్ గుప్తా, పూరి శ్రీనివాస్ గుప్తా,కొండ కృష్ణయ్య గుప్తా, ఓరుగంటి భద్రయ్యగుప్తా,ఎదిరి సత్య నారాయణ గుప్తా,గొంగళి నరసింహ గుప్తా,గుడిపల్లి శేఖర్ గుప్తా, సరబు అనంతం గుప్తా,పూరే శ్రీనివాస్ గుప్తా,ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,ఉస్కామూరి నిరంజన్, అర్థం రాజేష్ గుప్తా,ఓరుగంటి మల్లేష్ గుప్తా,చేడం వెంకటరమణ గుప్తా,వనమాల సురేష్ గుప్తా, యమనగడ్ల విజయకుమార్ గుప్తా,సూరిశెట్టి కృష్ణ గుప్తా,యల్లా బాలరాజ్ గుప్తా,చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా,జూలూరి సంపత్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



వేషధారణలతో చిన్నారులు

## హైదర్ గూడశివ సాయి వీరాంజనేయ స్వామి ఆలయంలో

# ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం):**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లోగల శివ సాయి వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గురువారం

అత్తాపూర్ హైదర్ గూడలో అమ్మవారి ఆశీస్సులతో పిల్లలను అలంకరించి శివుడికి పూజలు నిర్వహించారు. గురువారం దేవీ సరస్వతి రూపంలో అమ్మవారు దర్శనం ఇవ్వడంతో పిల్లలంతా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వివిధ రూపాలలో పిల్లలని అలంకరించి దేవాలయానికి కుటుంబ సభ్యులతో వచ్చి పూజలు నిర్వహించారు.

దేవీ నవరాత్రుల్లో మొదటి రోజు నుంచి అమ్మవారు తొమ్మిది రోజుల వరకు అలంకరణ నందితో రావడంతో దేవాలయమంతా చిన్న పిల్లలను చూసి భక్తులంతా దేవి నామ స్వరాలతో దేవాలయమంతా మారుమోగిపోయింది.

సరస్వతి దేవి అలంకరణలో పిల్లలకు మంచిగా బోధన తో పాటు జ్ఞానం బుద్ధి క్రీడాల్లో కూడా అన్నిట్లల్లో ముందుకు రావాలని కుటుంబ సభ్యులు అంతా అమ్మవారిని కోరుకుంటున్నామని తెలిపారు.



కొత్తకోట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



## 100 వసంతంలోకి

# ఆర్ఎస్ఎస్

### కొత్తకోట పట్టణ కేంద్రంలో ఘనంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**కొత్తకోట, అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** రాష్ట్రీయ స్వయం సంగ్ (RSS) స్థాపించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కొత్తకోట పట్టణ కేంద్రంలో ముఖ్య అతిథిగా ప్రచారక్ దేవేందర్ జి జరిగిన పదసంచాలన కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ

# సంతోషంగా ఉండాలి..

### - బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.బుధవారం రాత్రి రాజేంద్రనగర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ నగర్ బస్తీలో దుర్గమ్మ అమ్మవారి ఏడవ రోజు శ్రీ సరస్వతి



అమ్మ వారి అవతారంలో దర్శనమిచ్చారు.దర్శనం అనంతరం మహా ప్రసాదం అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ అన్నదానాన్ని ఆవుల అజయ్ కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు,ఇ.వేణుగోపాల్, టి.మల్లేష్,ఎం.భాస్కర్ యాదవ్,స్వామి,రఘుమా రెడ్డి,గణేష్,జంగయ్య,పెంటయ్య, పంబాల రాజు, మురళీ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## భవానికాలనీ దుర్గామాత దగ్గర

# చండీ హెూమం చేసిన భక్తులు..

### ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం..

**రాజేంద్రనగర్,అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ భవానికాలనీలోని ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని దుర్గామాత ఆలయంలో గురువారం చండీ యాగం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,దుర్గామాతకు కుంకు మార్చన అభిషేకాలు చేశారు.అనంతరం భవానికాలనీ, చెందిన ఓరాది రమేష్, అశోక్ రెడ్డి,పట్లోల శ్రీధర్ రెడ్డి, మాడపాటి కిషోర్ కుమార్,గగన్ పహాడ్ బస్తీకి చెందిన చిట్టి మురళి దాతల సహకారంతోఅన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమా రామ లింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ఎం.సత్యనారాయణరెడ్డి,వైస్ చైర్మన్లు బి. ఆంజనేయులు,సి.బాల్ రాజ్, అధ్యక్షులు పి. నీలకంఠం,కార్యదర్శి ఎం.కృష్ణ యాదవ్, కోశాధికారులు పి.కాశీవిశ్వనాథం, టి.అశోక్ కుమార్, భక్తులు శేఖర్,పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.






బతుకమ్మ వేడుకల్లో ప్రణవభక్త సమాజం ప్రతినిధులు

## పెద్ద తాళ్లకుంట వద్ద

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి.

గురువారం రాత్రి పెద్ద తాళ్లకుంట వద్ద సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొని ఆట,పాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, బండారు రమేష్ బాబు, కొలను సుధాకర్ రెడ్డి, పుస్తకాల అశోక్, కొండమీది హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.





## సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక

# బతుకమ్మ పండుగ

### ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : మాజీ సర్పంచ్ స్వరూప

**మొయినాబాద్, అక్టోబర్ 10, (నమస్తే ఉదయం):** తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ సర్పంచ్ స్వరూప అన్నారు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు, ఆడపడుచులకు ఆమె బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని అన్నారు. అత్యంత



భక్తి,శ్రద్ధలతో కొలుస్తూ పూలను దైవంగా పూజించే సాంప్రదాయ బద్ధమైన పండగ ప్రపంచంలో ఎక్కడ లేదన్నారు. అంతటి ప్రత్యేకత తెలంగాణ బతుకమ్మ పండుగకు దక్కడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఎంగిలిపూలను వేదజల్లుకొనే అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు.. తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రజల సంస్కృతిని, పల్లె జీవనాన్ని చాటి చెప్పే ప్రకృతి పండుగ బతుకమ్మని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పండుగలపై ఆధునిక ప్రభావం పడుతున్న బతుకమ్మ వేడుకల్లో సాంప్రదాయమే కొనసాగుతుందన్నారు. ప్రజల బతుకుల్లో భాగమైన బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. ఆడపడుచులు ఆనందంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని, బతుకమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బతుకమ్మ ఉత్సవాలను ఆడపడుచులు ఆనందంగా జరుపుకోవాలని ఆమె పేర్కొన్నారు ముందుగా ప్రజలందరికీ ఆమె దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు.



## బెంగాలీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత పూజలు

**చార్మినార్, అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** పాతబస్తీ చెలపుర బెంగాలీ సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత పూ జలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం సమితి ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ పూజ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు శంభు రాయ్,దీపంకర్ పాల్,ఉత్తం మండల నారాయణ్, మండల మలయా ల తోపాటు పలువురు పాల్గొన్నారు.





పేట్ల బురుజు పోలీస్ ఫోర్స్ కాంప్లెక్స్‌లో క్యాంటీన్ ప్రారంభిస్తున్న సిపి సివి ఆనంద్, ఆయుధ పూజ చేస్తున్న సిపి సివి ఆనంద్

## శ్రీ దుర్గా మాత ఆశీస్సులతో పోలీసులు అధికారులు, సిబ్బంది సుఖ సంతోషాలతో ఉండాలి

### - నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్ సిటీ బ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం):** “లిహైదరాబాద్ సిటీ పోలీస్ సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో నవరాత్రి దుర్గాష్టమి సందర్భంగా ఆయుధ పూజ , వాహన పూజను నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఐపిఎస్ నిర్వహించారు. గురువారం దసరా నవ రాత్రుల సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ , వాహన పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ సివి ఆనంద్ ఐపిఎస్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా నిర్మించిన పోలీసు సబ్సిడరీ క్యాంటీన్(సబ్సిడరి క్యాంటీన్ ) ను ప్రారంభించి, అందరికీ సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సివి ఆనంద్ ఐపిఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో భాగంగా గురువారం జరిగిన ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గా మాత ఆశీస్సులతో మీరందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలి అని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉద్యోగము చేసుకోవాలని సిబ్బందిని, అధికారులను కోరారు . హైదరాబాద్ సిటీ పోలీసులం దరికీ దుర్గాష్టమి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమతి రక్షిత కృష్ణమూర్తి ఐపిఎస్ డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, శ్రీ రాహుల్ హెగ్డే ఐపిఎస్, డిసిపి ట్రాఫిక్ ,శ్రీమతి స్నేహమేరా ఐపిఎస్, డిసిపి సౌత్ జోన్, శ్రీమతి ఎన్. శ్వేత ఐపిఎస్, డిసిపి సిసిఎస్ డిడి హైదరాబాద్, శ్రీ పాటిల్ కాంతిలాల్ సుభాశ్ ఐపిఎస్, డిసిపి సౌత్ ఈస్ట్ జోన్ జోన్ ,శ్రీ. ఎన్.భాస్కర్ అదనపు డిసిపి (అడ్మిన్), బి. కిష్టయ్య అదనపు డిసిపి (డిప్లాయ్) , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





## తాజ్ సర్కిల్ హెూటల్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


**మొయినాబాద్ అక్టోబర్ 10( నమస్తే ఉదయం):** మండలం కనకమామిడి గేటు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తాజ్ సర్కిల్ హెూటల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ప్రెసిడెంట్ ఎం డి ఫైమ్ ఖురేషి గారి తో పాటు పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మానయ్య, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి చేవెళ్ళ నియోజక వర్గం మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిలుక మర్రి నరసింహపై అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టారు...!


### వెంటనే విడుదల చేయాలి

### భార్య ప్రేమలత విజ్ఞప్తి.

**శంషాబాద్ అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** తన భర్త తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలుకమర్రి నరసింహను శంషాబాద్ పోలీసులు అక్రమ కేసు బనాయించి అరెస్టు చేశారని ఆయన భార్య ప్రేమలత ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త ముచ్చింతల గ్రామం అభివృద్ధి కోసం పాటుపడుతుంటే అది నచ్చని మై హెూమ్ సంస్థ



ఆయనపై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతున్నదని ఆమె కన్నీరు పెట్టుకున్నారు. మై హెూమ్ సంస్థ ప్రోద్భలంతో తన భర్త పై దాడి చేయించారని తన ప్రాణానికి ముప్పు ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరిగి ఆయన పైనే అక్రమ కేసు బనాయించి జైలుకు పంపించారని ఆమె అన్నారు. తన భర్తపై బనాయించిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. మై హెూమ్ సంస్థతో తన కుటుంబానికి ప్రాణహాని ఉన్నదని తమకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.





అమ్మవారిని దర్శించుకున్న ఇన్స్పెక్టర్ నరసింహ దంపతులు, ఎస్సై శ్వేత దంపతులు

## హైదర్‌గూడ పోచమ్మ ఆలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 10(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ పోచమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగగా జరుగుతున్నాయి. గురువారంఅత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ చారిత్రక శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు చివరి దశకు చేరు కున్నాయి. దేవాలయంలో జరిగిన దుర్గ హెూమంలో పోలీస్ అధికారులు నరసింహులు, శ్వేత వ కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన పల్లకి ఊరేగింపులో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా భజనలు, నృత్యాలు చేశారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు స్థానిక నాయకులకు, మహిళలకు, భక్తులకు ఆలయ ముఖ్య నిర్వాహకులు చేట్టి గారి నరేందర్ అలియాస్ చిన్న కృతజ్ఞతలు తెలిపారు.





## మంచు విష్ణుకి అనుకూలంగా
# ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు

మంచు విష్ణుకి వ్యతిరేకంగా యూట్యూబ్ చానెళ్లలో ఉన్న వీడియోలు, కంటెంట్‌ను తొలగించాలని ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వ్యక్తి ప్రతిష్ట దిగజార్చేలా ఉన్న కంటెంట్‌ను వెంటనే తొలిగించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఆయన స్వరం, ఆయన పేరు, ఆయన తీసిన సినిమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా దుర్వినియోగం చేయొద్దని హెచ్చరించారు. ఈ మేరకు పది యూట్యూబ్ లింక్‌లకు హైకోర్టు స్వీట్ వార్నింగ్ ఇచ్చింది.

ఈ తీర్పు సోషల్ మీడియాలో నటులు, వారి కుటుంబాల పై అవమానకరమైన సమాచారాన్ని అరికట్టేందుకు విష్ణు మంచు చేపట్టిన విస్తృత ప్రయత్నాలను బలపరుస్తోంది. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడిగా, విష్ణు మంచు అనైతిక యూట్యూబ్ ఛానళ్ళ పై అవమానకరమైన సమాచారాన్ని పోస్ట్ చేసే వారి పై చర్యలు తీసుకోవడంలో ముందడుగు వేశారు. ఇప్పటివరకు ఆయన చర్యల ద్వారా 75 అవమానకరమైన యూట్యూబ్ లింకులు తొలగించబడ్డాయి. ఇది సెలబ్రిటీలకు ఒక సురక్షితమైన వాతావరణం కల్పించడం కోసం ముందడుగు పడినట్టు అయింది.

అవమానకరమైన విషయాలు, ఏ పద్ధతిలోనైనా ప్రచురణ లేదా ప్రచారం చేయకుండా కోర్టు తీర్పునిచ్చింది. విష్ణు మంచు పేరు, స్వరం, చిత్రము, లేదా ఏ ఇతర ప్రత్యేక లక్షణాలను వాణిజ్య లేదా వ్యక్తిగత ప్రయోజనం కోసం అనధికారికంగా వినియోగించకూడదని తెలిపింది. విష్ణు మంచు వ్యక్తిత్వ/ప్రచారం హక్కులను అపహరించడం, దుర్వినియోగం చేయడం వంటివి చేయకూడదని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

అవమానకరమైన సమాచారాన్ని కలిగిన లింకులని నిలిపివేయాలని ఐటీ, టెక్నాలజీ మంత్రిత్వ శాఖలను కోర్టు ఆదేశించింది. నిందితులు 48 గంటలలోపు అన్ని ఉల్లంఘనల విషయాలను తొలగించవలసి ఉంటుంది, లేకపోతే యూట్యూబ్ ఈ విషయాలను నిరోధించి/నిలిపివేయవలసి ఉంటుందని కోర్టు తెలిపింది.

## ప్రశాంత్ వర్మ మహాకాళి..
# తొలి సూపర్ హీరోయిన్ వచ్చేసింది

ఇక భారతదేశపు తొలి మహిళా సూపర్ హీరోయిన్‌గా నిలిచే "మహాకాళి" పేరుతో రూపొందుతోంది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCz) నుండి వచ్చిన తొలి చిత్రం "హనుమాన్" పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ క్రియేటివ్ డైరెక్టర్ %ూఎజఖ% నుండి మూడవ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ప్రొడ్యూసర్ రివాజ్ రమేష్ డుగ్గల్ RKD స్టూడియోస్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. RK డుగ్గల్ ప్రెజెంటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా RKD స్టూడియోస్ నిర్మాణ రంగంలోకి రాబోతోంది. ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందిస్తుండగా, పూజా అపర్ణా కొల్లూరు అనే మహిళా దర్శకురాలు దర్శకత్వం వహిస్తున్నారు. ఇక భారతదేశపు తొలి మహిళా సూపర్ హీరోయిన్ గా నిలిచే "మహాకాళి" పేరుతో రూపొందుతోంది. ప్రత్యేకంగా, సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు అనుగుణంగా రూపుదిద్దుకునే ఈ చిత్రం సామాజిక అంశాలను స్పృశిస్తూ, ఆధునిక సమస్యలతో కూడిన కథా నేపథ్యాన్ని కలిగి ఉంటుందని మేకర్స్ తెలిపారు.

మహాకాళి కథ బెంగాల్ రాష్ట్రాన్ని ప్రధాన ప్రదేశంగా తీసుకుని సాగుతుంది. గడచిన సాంప్రదాయాలకు, దేవతా స్థాయికి చెందిన గొప్ప సంపదను వెండితెరపై చూపించే ఈ చిత్రం, సామాజికంగా సమకాలీనమైన అంశాలతో కూడిన భావోద్వేగ కథనంతో ముందుకు వస్తుంది. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ అయ్యింది. ఆ పోస్టర్ లో ఒక పులితో ఒక అమ్మాయి కనిపిస్తుంది. వెనుక భాగంలో



గుడిసెలు, బంట్లు మరియు భయంతో పారిపోతున్న ప్రజలు, అందులోనే ఓ ఫెరిస్ వీల్ దగ్ధం అవుతున్నట్లు చూపించబడింది. టైటిల్ పోస్టర్ కూడా బెంగాలీ ఫాంట్ లో, నక్షత్రాకారంలో డిజైన్ చేయబడింది.




## వినూత్న తరహాలో లగ్గం ట్రైలర్

సినిమా ప్రమోషన్స్ కొత్తగా చెయ్యాలి, బజ్ క్రియేట్ చెయ్యాలి, ప్రేక్షకుల్లోకి సినిమా తీసుకెళ్లాలి అని ఉద్దేశంతో డిఫరెంట్ ఐడియాలతో ముందుకొస్తున్నారు "లగ్గం" టీమ్. రెగ్యులర్గా సినిమా ఇండస్ట్రీలో ఉన్న టాప్ హీరోస్, లేక టాప్ ప్రొడ్యూసర్తో టీజర్ , ట్రైలర్స్ లాంచ్ చేపించడం అనేది మనం చూస్తున్నదే. కానీ వీటన్నింటినీ దాటి ఇప్పటివరకు ఎవ్వరు చెయ్యని విధంగా తమ సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టింది. లగ్గం సినిమా టీమ్. సినిమా మొదలుకొని పాటలు, పోస్టర్స్, టీజర్ అంటూ వరుసగా రోజు ప్రేక్షకులను పలకరిస్తూ "రీల్ పెట్టు – చీరపట్టు" అనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో ప్రమోషన్స్ మొదలు పెట్టి దూసుకుపోతుంది. ఒక వైపు లగ్గం ట్రావెలర్ ఊరూరా తిరుగుతూ లగ్గం గిఫ్ట్స్ అందిస్తూ అందరికీ చేరువ అవుతుంది. అదే తరహాలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం మరో కొత్త ఐడియాతో ముందుకు వచ్చింది టీమ్.

## రామ్ భజరంగ్ ఫస్ట్ లుక్

సన్ రైజ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిర్మాత స్వాతిసుధీర్ నిర్మిస్తున్న సినిమా రామ్ భజరంగ్. రాజ్ తరుణ్ , సందీప్ మాధవ్ హీరోలుగా నటిస్తున్న రామ్ భజరంగ్ సినిమాకు సి.హెచ్.సుధీర్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు.

మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి అయ్యింది, దసరా సందర్భంగా రామ్ భజరంగ్ ఫస్ట్ లుక్ ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా మాసీగా ఉందని, ఇద్దరు హీరోలు రాజ్ తరుణ్, సందీప్ మాధవ్ చాలా డిఫరెంట్ లుక్స్ , గెటప్స్ లో ఉన్నారని పాజిటీవ్ కామెంట్స్ వస్తున్నాయి.



## "గుడ్ బ్యాడ్ అగ్లీ" సెట్స్ నుంచి
# అదరగొట్టిన థలా

కోలీవుడ్ సినిమా దగ్గర ఉన్నటువంటి బిగ్గెస్ట్ మాస్ హీరోస్ లో థలా అజిత్ కూడా ఒకరు. మరి అజిత్ ఇప్పుడు రెండు సినిమాల్లో నటిస్తుండగా వాటిలో దర్శకుడు తన అభిమాని అయినటువంటి అధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్న సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "గుడ్ బ్యాడ్ అగ్లీ" కూడా ఒకటి. మరి ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి మంచి అంచనాలు నెలకొనగా ఈ సినిమా కోసం అజిత్ ప్రిపేర్ చేసిన కొత్త లుక్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇచ్చింది.

ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా సెట్స్ నుంచి దర్శకుడు తన అభిమాన హీరోపై పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది. అజిత్ వైట్ అండ్ వైట్ సూట్ లో స్టైలిష్ లుక్స్ తో అదరగొట్టారు అని చెప్పాలి. దీనితో ఈ పిక్ ఫ్యాన్స్ లో హిట్ అయ్యింది. మరి ఈ సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి చేస్తుండగా వచ్చే ఏడాది సంక్రాతి కానుకగా మేకర్స్ రిలీజ్ కి సిద్ధం చేస్తున్నారు. అలాగే దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంని టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.



Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733